

# సత్యవాక్కు

క్రైస్తవ మాస పత్రిక

## మీకొక సదవకాశము !

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న "సత్యవాణి" యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలు పొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 20 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్య-మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ. 15/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంథాలయాన్ని తెరవండి!!

**SATYA VANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA-533 004.

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్య- నంబరును మాకు తెలియజేయండి. ఇది అత్యవసరం !!

రాజన్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.O. Box 80, KAKINADA, A.P 533 001.

Editor : J.C. CHOATE

Managing Editor : JOSHUA GOOTAM

Pleading for Restoration of First Century Christianity

సంపుటి 11 సెప్టెంబరు 1990 సంచిక 4

## సంపాదకీయము

### బైబిలు దేవునినుండి కలిగినదా లేక మానవులనుండి కలిగినదా?

(Is the Bible from God or Men ?)

క్రైస్తవ్యమును గూర్చిన రెండు ప్రాథమికమైన ప్రశ్నలేవనగా (1) విశ్వమును, మానవుని సృజించిన నిత్యుడగు దేవుడున్నాడా? (2) బైబిలు దేవుని నుండి కలిగినదా? బైబిలుయొక్క ప్రారంభాన్ని గూర్చిన ప్రశ్నను పరిశీలించుటయే ఈ ఉపన్యాసము యొక్క ఉద్దేశ్యము.

బైబిలు ఎక్కడనుండి వచ్చెను? ఈ ప్రశ్నకు రెండే సమాధానాలున్నాయి. క్రైస్తవులు విశ్వసించిన విధంగా అది దేవుని నుండి వచ్చియుండాలి లేదా నాస్తికులు, అవిశ్వాసులు ఉద్దేశించిన విధంగా అది మానవులనుండి కలిగియుండాలి. బైబిలు ఏ ప్రేరణ లేని మానవ జ్ఞానముయొక్క ఫలితమా? లేక దైవావేశమా? మనం లేఖనములు

దేవుని బయలుపాటు అనే విశ్వాసాన్ని కలిగియున్నామా ! లేక బైబిలు మానవులనుండి కలిగిన ఒక గ్రంధమనే అభిప్రాయాన్ని కలిగియున్నామా? మతప్రపంచంలో ఎదుర్కొంటున్న ముఖ్యమైన ప్రశ్న యిది.

## బైబిలు చెప్పుచున్నమాట

బైబిలు అది దేవునినుండి కలిగినదని చెప్పుచున్నది. ఈ మాట నిజమా? కాదా? పౌలు ఇట్లు వ్రాసెను. "దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము" (2 తిమోతి 3:16). అంటే "దేవుడు మాటలాడెను" "దేవుని శ్వాసనుండి వెలువడెను" అని అర్థము. బైబిలునందలి భాగము లన్నియు పూర్తిగా దైవావేశము వలన కలిగినవని ఇది స్పష్టముగ తెలియజేయుచున్నది. పాత నిబంధనలో ప్రవక్తలు చెప్పిన మాట లను అపొస్తలుడైన పేతురు తిరిగి చెప్పుచూ "ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి" (2 పేతురు 1:21). క్రొత్త నిబంధన లేఖకులు అలాగే దైవావేశమును కలిగియుండిరి. ఆత్మమూలముగా పరిశుద్ధులగు అపొస్తలులకును, ప్రవక్తలకును సత్యము బయలుపరచబడెను.

దేవునిద్వారా బైబిలు కలిగియున్నట్లయితే ఆ గ్రంధముద్వారా ఆయన ఈ విషయాన్ని మనకు తెలియజేయును. దేవుడున్నట్లయితే, ఆయన మన తండ్రియైతే ఆయన తన పిల్లలతో మాటలాడును. భూసంబంధమైన ఒక తండ్రి తన గృహానికి దూరంగాయున్న తన కుమారునితో మాటలాడలేడు. అతడు మాటలాడగలినప్పుడు అతనితో సంభాషించడా? బైబిలునందు సుమారు వెయ్యి మారులు ఈ మాటలు మనం కనుగొనగలము. ప్రభువు ఈలాగు సెలవిచ్చెను: "యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను", "ప్రభువు నాకే

లాగు సెలవిచ్చెను" (ఉదాహరణకు చూడండి) 2 సమూ 23 : 2; యిర్మీయా 1:4-9; మత్త 1:22; 2:15; అ.కా.1:16. బైబిలు బోధించుచున్నప్పుడు అదెట్టి గ్రంథమో మనకర్థమగును. అది ఇచ్చే సాక్ష్యాన్ని స్పష్టమైన ఆధారము లేకుండ నమ్మశక్యముకానిదని తిరస్కరించకూడదు. మనము బైబిలు దైవావేశమువలన కలిగినదని ఎట్లు గ్రహించగలము ?

బైబిలు గ్రంథమందు, వెలుపల అది దైవసంబంధమైన ప్రారంభాన్ని కలిగియున్నదనుటకు అనేక ఆధారాలున్నాయి. అది దేవుని వలన కలిగినదని చెప్పే అనేక సంగతులను అది కలిగియున్నది. అది దైవావేశము వలన కలిగినదనుటకు దోషములేని ఆధారము కలదు. దేవుడు మనతో మాటలాడిన అనేకములైన, సమృద్ధియైన ఆధారములు కలవు (హెబ్రీ 1 : 1-2). లేఖనములయొక్క దైవసంబంధమైన ప్రారంభాన్ని తెలియజేసే కొన్ని ఆధారాలను ఇప్పుడు పరిశీలిద్దాం.

## బైబిలునందలి ఆధారములు

బైబిలు దైవావేశమువలన కలిగినది. ఇది దోషరహితమైనది. క్రైస్తవ్యము యొక్క సత్యమును గూర్చి అపొస్తలుడైన పౌలు మాటలాడుచూ "మనకైతే దేవుడు వాటిని తన ఆత్మవలన బయలుపరచియున్నాడు. మనుష్యజ్ఞానము నేర్పు మాటలతోగాక ఆత్మసంబంధమైన సంగతులను ఆత్మసంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము" (1 కొరింథీ 2:10-13). ఒకమాట అంటే ఒకని మనస్సులోని తలంపును మరొకనికి అందించే సమాచారము. దైవావేశము వలన కలిగిన మాటల ద్వారా ఆయన మనస్సునందలి తలంపులు మానవులకు అందించుచున్నాడు. ఈ మాటలద్వారా ఆయన చిత్తాన్ని

ఆయన బయలుపరచెను. లేఖకులు వ్రాసిన సంగతులు వారి స్వంత మాటలు కాదు. కాని అవి దేవునియొక్క మాటలు. లేఖనముల యందున్న మాటలు దైవసంబంధమైన మాటలయినప్పటికిని మానవులైన లేఖకులే వాటిని వ్రాసిరి. అందుచేత పరిశుద్ధాత్మ నడిపింపు ద్వారా మానవులు వాటిని వ్రాయుటవలన బైబిలు దైవావేశము వలన కలిగినది.

"దేవుని శ్వాసనుండి వెలువడెను" అంటే అది దోషరహితమైనది. ఎందుకనగా దేవుడు అబద్ధమాడజాలనివాడు (హెబ్రీ 6:18). దావీదు ద్వారా ప్రభువు చెప్పినదేమనగా దేవుని వాక్యము "స్వచ్ఛమైనది" (pure) (కీర్త 19:8; 119:140). దీనికి అర్థమేమనగా యథార్థమైనది. దావీదు ఇట్లు వ్రాసెను: "యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది" "నీవు నియమించిన న్యాయవిధు లన్నియు నిత్యము నిలుచును" (కీర్త 119:160 cf 19:7). దేవుడు మానవునికి సంపూర్ణమైన, యథార్థమైన గ్రంథాన్ని యిచ్చెను. అది దోషరహితమైనది. లేఖకులు సత్యమును చూపించి దానియొక్క దైవసంబంధమైన ప్రారంభాన్ని నిరూపించిరి. దైవజనులు ప్రభువు దేనినైతే వ్రాయమని వారిని కోరెనో ఆ దేవుని చట్టమైయున్న "సత్యమును" వ్రాసిరి. (కీర్త 119:142 యోహా 17:17.)

బైబిలు దానిని గూర్చి అది చెప్పే సమాచారము సరిగా లేకపోయినయెడల, అది యితర అంశాలనుగూర్చి చెప్పే విషయాలు ఎట్లా మనము నమ్మి గ్రహించగలము? బైబిలు నమ్మశక్యము కానిదయినట్లయితే మన క్రైస్తవ విశ్వాసము సత్యముపై ఆధారపడినదికాదు. దానినుండి మనకెట్టి ఆదరణ లభించదు. కాని బైబిలు దైవావేశము వలన కలిగిన నమ్మదగిన దేవుని వాక్యమైతే మనము దాని బోధలను విననప్పుడు దేవుని మాటనేగాని మానవుని మాటను వినుటలేదు.

బైబిలు 66 పుస్తకములు కలిగిన ఒకే గ్రంథము. ఈ గ్రంథము చుట్టూ ఐక్యత అనే బంగారు తీగ చుట్టబడి యున్నది. బైబిలు ఎవరి ద్వారా వ్రాయబడినదో ఆ యూదులు వాఙ్మయమునందు గాని విజ్ఞాన శాస్త్రమునందుగాని ప్రవీణులు కారు. ఎట్టి కీర్తిప్రతిష్ఠలు కలిగినవారు కారు. కొందరు జాలరులు, సుంకరులు, గొఱ్ఱెల కాపరులు మిగిలినవారు వారు నివసించు చోటికే పరిమితమైనవారు. అయితే "విద్యలేని పామరులు" (అ.కా. 4:13). ప్రపంచానికి నిర్దోషమైన, సంపూర్ణ ఐక్యత కలిగిన గ్రంథాన్ని అందించిరి. వేర్వేరు ప్రదేశాలలో నివసించి, ఒకరికొకరు సంబంధములేని స్థితిలో వ్రాసిన వ్రాతలను ఒకచోటుకి చేర్చినప్పుడు అందు ఎట్టి వ్యత్యాసముగాని, తప్పిదముగాని కనబడలేదు. దైవసంబంధమైన ప్రారంభము బైబిలు కలిగియున్నదనుటకు యిది ఖచ్చితమైన ఋజువు. ఒక గొప్ప మనస్సు వారందరినీ నడిపించెను, లేనియెడల వేర్వేరు అలవాట్లు, భావాలు కలిగిన 40 మంది మనుష్యులు 16 శతాబ్దాల కాలంలో మోషే అనే మొదటి లేఖకుడు మొదలుకొని, యోహాను అనే ఆఖరి లేఖకుని వరకూ దైవశక్తి లేకుండ ఇట్టి గ్రంథాన్ని ఎట్లు వ్రాయగలిగిరి ?

బైబిలుయొక్క శత్రువులు 'మైక్రోస్కోపు' ఉపయోగించునట్లు విశితముగ అందలి దోషములకొరకు దానిని పరిశోధించిరి. కొన్ని పరస్పర విరుద్ధంగా కనపడే సంఘటనలు పోగుచేసిరి గాని వాటిని ఋజువు చేయలేకపోయిరి. మానవులు వ్రాసిన గ్రంథాలవలె కాక బైబిలునందలి ప్రతి మాట ఖచ్చితముగా నమ్మదగినది. బైబిలు పూర్తిగా దేవుని వాక్యము. ప్రపంచమందలి అనేక మత గ్రంథాలకు వేరుగా అది దైవసంబంధమైన గ్రంథకర్తను (Divine Author) కలిగియున్నది. ఈ విషయాలను బట్టి మేము మా విశ్వాసాన్ని ఈ గ్రంథముపైనుంచి అది దైవావేశమువలన కలిగిన, దోషరహితమైన దేవుని వాక్యమని నమ్ముచున్నాము.

నెరవేరిన ప్రవచనములు. తరువాత ప్రవచనములను గూర్చిన శక్తివంతమైన ఋజువులను పరిశీలిద్దాం. నెరవేరిన ప్రవచనాలు వాస్తవాలై దీనియొక్క సర్వజ్ఞానాన్ని తెలియజేయుచున్నవి. ప్రవచన మనగా ముందుగా వ్రాయబడిన చరిత్ర తప్ప మరొకటి కాదు. ఆయా వ్యక్తులను గూర్చి, దేశాలను గూర్చి, పట్టణాలను గూర్చి ఆత్మావేశముద్వారా అవి సంభవించకముందే ప్రవక్తలు చెప్పిన సంగతులు మనము చూచినప్పుడు బైబిలు దేవునినుండి కలిగినదను వాస్తవాన్ని విస్మరించలేము. కొన్ని ఉదాహరణలు పరిశీలిద్దాం.

క్రీస్తురాకనుగూర్చిన ప్రవచనాలు ముఖ్యముగా పాతనిబంధనలో రక్షకునిగురించి 330 ప్రవచనాలు ఆయన భూమిమీద నివసించుటను గూర్చి వ్రాయబడినవి నెరవేరెను. ఆయన కన్యక గర్భమందు జన్మించవలెను (యెష 7:14). అబ్రాహాము సంతానము (ఆది 12:2; గలతి 3:16). యూదావంశము (ఆది 49:10; హెబ్రీ 7:14). దావీదు గోత్రము (2 సమూ 7 : 13-16) ఆయన జన్మస్థలము యూదయ బెత్లెహేము (మీకా 5:2) ఆయన జీవితంలోని సంఘటనలు, ఆయన వ్యక్తిగత పరిచర్య యథార్థముగా ప్రవచింపబడెను. ఆయన 30 వెండి నాణెములకు అప్పగింపబడును (జెకర్యా 11:12) అని ప్రవచింపబడెను. ఆయన మరణ సమయములో ఆయన చేతులును, పాదములును పొడవబడును (కీర్త 22:16). ధనవంతునియొద్ద ఆయన సమాధి చేయబడెను (యెష 53:9). ఆయన మరణములోనుండి సజీవుడై పరలోకమునకు కొనిపోబడును (కీర్త 16:10 దాని 7:13-14). ఆ నాలుగవ రాజుల కాలములో ఆయన రాజ్యమును స్థాపించును (దాని 2:44). ఈ ప్రవచనములు ఇంకా అనేకమైనవి క్రీస్తు పుట్టక అనేక సంవత్సరాలముందు ప్రవచింపబడి క్రొత్త నిబంధనలో లిఖించబడిన విధముగా నెరవేర్చబడెను.

మోషే తనను గూర్చి వ్రాసిన ప్రవచనము లన్నియు నెర వేరినవని యేసు చెప్పెను (యోహా 5:39;; లూకా 24:44-49). ఆయన లేఖనాలనుగూర్చి మాటలాడుచూ "లేఖనము నిరర్థకము కానేరదుగా" అని చెప్పెను (యోహా 10 : 35). సంఘము స్థాపింపబడిన తరువాత అపొస్తలులు వారి బోధయందు ఈ విషయాన్ని తెలియజేసి యేసే క్రీస్తు అని పాతనిబంధన యందలి వచనాల ఆధారంగా ఋజువుచేసిరి (అ.కా. 13:23-37). అవి నెరవేరక కొన్ని శతాబ్దాల ముందు చేయ బడిన వివిధములైన ప్రవచనములు, భవిష్యత్ సంఘటనలను గూర్చి దైవసంబంధమైన జ్ఞానముద్వారా కాకుంత ముందుగా ఎట్లు చెప్ప గలిగిరి !

యూదా జనాంగము యొక్క పతనాన్ని గూర్చి ద్వితీయోప దేశకాండము 28వ అధ్యాయమునందు మోషే ప్రవచించెను. ఆసక్తి కరమైన ప్రవచనము వ్రాయబడినది. "యెహోవా దూరమైయున్న భూదిగంతములనుండి ఒక జనమును, అనగా నీకు రాని భాష కలిగిన జనమును క్రూర ముఖము కలిగి వృద్ధులను, యౌవనస్థులను కటా క్షింపని జనమును గద్ద ఎగిరి వచ్చునట్లు నీ మీదికి రప్పించును" ఇక్కడ కొత్త భాష మోషే ఉపయోగించెను. వారు యెరూష లేము గోడలు పడద్రోయబడువరకు ముట్టడించుదురు. ఈ ముట్టడి వలన ప్రజలు భయంకరమైన బాధ నొందుదురు. మృదుత్వము చేతను నేలమీద తన అరకాలు మోప తెగింపని (స్త్రీ) తన కాళ్ళ మధ్యనుండి పడు మావిని, తాను కనబోవు పిల్లలను తాను రహస్యముగా తినును. ద్వితీ 28 : 56-57. ఈ ముట్టడిలో వారు ఎక్కువ సంఖ్యలో నశించు దురు. తీతు నాయకత్వంలో రోమావారు క్రీ॥శ 70లో జరిగించిన యెరూషలేము నాశనమే పై ప్రవచనముల నెరవేర్పు. ఇవి ప్రవచింప బడిన 1500 సంవత్సరాలకు నెరవేరెను. జోసెఫస్ అను యూదా చరిత్రకారుడు ఈ విషయాలను ఖచ్చితముగ వ్రాసెను, పట్టణముపై

...స్తుని జరిగిన కాలంలోనే అది నెరవేర్చెను. యెరూషలేము జయించ బడెను. గోడలు కూల్చబడెను. పది లక్షల మంది యూదులు చంపబడిరి. ఆకలిగొన్న ప్రజలు వారి కన్నబిడ్డలను కుమారులను భక్షించిరి.

యూదులు భూమిపై నున్న అన్ని దేశాలకు చెదరిపోవుదురని, వారు ప్రపంచములో ఒక సామెతగా ఉందురని మోషే ప్రవచించెను. అంతేకాదు వారు సహింతురు. ఏ దేశమందు నేను వారు కన బడుటలేదు! ఏ దేశమందు వారు హింసింపబడుట లేదు! అయినప్పటి కిని యూదులు అలాగే ఉన్నారు. మోషే ఈ ప్రవచనాలన్నియు పరిశుద్ధాత్మ ద్వారా చెప్పెను. ఫ్రెడ్రిక్ అను నతను ఒక్క మాటలో బైబిలు దైవావేశము వలన కలిగినదనుటకు ఋజువు "యూదుడు" Jew అని చెప్పాడు.

ఇప్పటినుండి 150 సంవత్సరాల తరువాత అమెరికా అధ్యక్షుడుగ వారు ఎవరో అతనెట్టి పరిపాలన చేయునో ఎవరూ చెప్పలేరు. కాని బైబిలు లేఖకులు పర్షియా పాలకుని గూర్చి అతని పరిపాలన గూర్చి ముందుగా ప్రవచించిరి. కోరెషు పుట్టుక 150 సం॥రాల పూర్వము దేవుని ప్రవక్తయైన యెషయా అతని పేరును అతని పనిని గూర్చి తెలియజేసి యూదులు బబులోను చెరనుండి విడిపింపబడుటను గూర్చి ముందుగా తెలియజేసెను (యెషయా 44:26-28; 45:1-4). ఈ కాలములో యూదా రాజ్యము చెరలో లేదు. యెషయా ప్రవచనము నెరవేరెను.

బబులోనుగూర్చి యెషయా వ్రాసిన (13:19-22 cf యిర్మియా 50) ప్రవచనము ఆసక్తికరముగ కనపడుచున్నది. బబులోను దాని మహిమనుండి ఏ జనాంగము అందు నివసింపని విధముగ పడద్రోయ బడును. అరబ్బు తన గుడారమును అక్కడ వేయడు. కాపరులు అక్కడ మందలను మేపరు. అక్కడ ఎడారిలో నివసించు క్రూర

మృగములు, గుడ్లగూబలు, రోదనచేయు జంతువులు నివసించును. బబులోను క్రీ॥పూ॥ 2234లో మిక్కిలి సుందరమైన నగరము. దాని గోడలు 15 చదరపుమైళ్ళ విస్తీర్ణము, 300 అడుగుల ఎత్తు 87 అడుగుల మందము కలిగి యున్నవి. అనేక వందల ద్వారములు, గోపురములు, వ్రేలాడే ఉద్యానవనములు మరియు గొప్ప భవనము లుండెను. యూఫ్రటీస్ నది అద్దరిని సారవంతమైన లోయ కలదు. అదే బబులోను సామ్రాజ్యము యొక్క ముఖ్యపట్టణము. అప్పటికి ఆ పట్టణము నకు నాశన చిహ్నాలు ఏమియు లేవు. కాని ఈ ప్రవచనము చెప్ప బడిన 200 సంవత్సరముల తరువాత క్రీ॥పూ 536లో బెల్షస్సరుయొక్క త్రాగుబోతు విందులో ఆ సామ్రాజ్యము తలవంచి మరల పైకెత్త లేదు. మాదీయులు, పారశీకులు దాని నాక్రమించిరి. ఇప్పటి వరకు అది తిరిగి నిర్మింపబడలేదు. యుగాల తరబడి అది నివాసయోగ్యముగా లేదు. ఈ ప్రవచనంలో ఒక్క మాట కూడ నిరర్థకము కాలేదు.

అలాగే యెహెజ్కేలు మధ్యధరా సముద్రతీరముననున్న తూరు పట్టణమును గూర్చి అది వైభవముతో నున్న సమయములో ప్రవచించెను (యెహె 26 : 1-14). కల్దీయులు ఆ పట్టణమును ఆక్ర మించి నాశనము చేసిరి. తరువాత తూరు సముద్రమునందలి ఒక ద్వీపములో పునర్నిమింపబడెను. ప్రవక్త చెప్పిన విధముగ అలెగ్జాం డరు దానిని తన సముద్రమార్గములో నాశనము గావించిన రెండవ వాడు. శతాబ్దాల తరబడి చేపలు పట్టువారు వలలు వేసికొను స్థలంగా అది ఉన్నది గాని పునర్నిమింపబడలేదు.

బైబిలునందలి అనేక ప్రవచనాల్లో ఇవి ఉదాహరణ మాత్రమే. ప్రవచనములకు వాటి నెరవేర్పునకు మధ్య కాలం శతాబ్దాలున్నా యివి సంపూర్ణంగా ఒప్పుకొనదగినవి. "మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై "దేవుని మూలముగా పలికిరి" (2 పేతు 1 : 21).

ఇదే ప్రవచనములు నెరవేరుటకు కారణము. బైబిలు దైవావేశము పైన క్రైస్తవ విశ్వాసముపై దాడి జరిగిన కాలంలో బైబిలు దాని యొక్క ప్రవచనముల నెరవేర్పు మనకు వారిని ఎదిరించగల అవకాశ మిచ్చింది. [సశేషం]

—పెర్రి కోతమ్.

---

## కడవరి తీర్పు (The Last Judgment)

(గత సంచిక తరువాయి)

**4. గ్రంథములు :** "అప్పుడు గ్రంథములు విప్పబడెను. జీవగ్రంథ మను వేరొక గ్రంథము విప్పబడెను. ఆ గ్రంథములయందు వ్రాయ బడియున్న వాటిని బట్టి తమ క్రియలచొప్పున మృతులు తీర్పు పొందిరి" (ప్రకటన 20:12). తీర్పు సమయములో గ్రంథములను బట్టి తీర్పు పొందుట యోహానుకు చూపబడెను. ఈ గ్రంథములలో ఒక గ్రంథము పేరుమాత్రము చెప్పబడినది. ఆ గ్రంథము పేరు జీవ గ్రంథము. "జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొఱ్ఱెపిల్ల యొక్క జీవగ్రంథమందు ఎవరి పేర్లు వ్రాయబడలేదో" (ప్రకటన 13:8). "ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని యెడల వాడు అగ్ని గుండములో పడవేయబడెను" (ప్రకటన 20:15). గొఱ్ఱెపిల్ల యొక్క జీవగ్రంథమునందు వ్రాయబడిన వారే దానిలో ప్రవేశింతురు గాని..." (ప్రక 21:27; 3:5; 20:12; 22:19). మోషే దేవునితో చెప్పినది :

"అయ్యో! నీవు వారి పాపములను ఒకవేళ పరిహరించితివా లేనియెడల నీవు వ్రాసిన నీ గ్రంథములో నా పేరు తుడిచివేయుమని బతిమాలుకొనుచున్నాననెను" (నిర్గమ 32:32-33). మోషే తన పేరు దేవుని జీవగ్రంథములో నున్నట్లు చూచుకొనెను. "ఆయన (క్రీస్తు

దయ్యములు మీకు లోబడుచున్నవని సంతోషింపక మీ పేరులు పరలోకమందు వ్రాయబడి యున్నవని సంతోషించుడని వారితో (శిష్యులతో) చెప్పెను" (లూకా 10:20), "ఆ సహకారుల పేర్లు జీవ గ్రంథమందు వ్రాయబడి యున్నవి" (ఫిలిప్పీ 4:2-3).

పరలోకమందు వ్రాయబడిన జ్యేష్ఠుని సంఘమునకు (హెబ్రీ 12:22-23). తెలుగులో జ్యేష్ఠుల సంఘమునకు అని బహువచనము తెస్తూ దారులు చేసిరి. ఇంగ్లీషులో సరిగా ఉన్నది. జ్యేష్ఠుడు అనగా క్రీస్తు. "ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు దేవుడెవరిని ముందుగా ఎరిగెనో వారు తన కుమారునితో సారూప్యము గలవారగుటకు వారిని ముందుగా నిర్ణయించెను" (రోమా 8:29). "దేవుని కుమారులైన వారందరు కనిష్టులు" (గలతి 3 : 26-27). "మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని వారితో చేర్చుచుండెను" (అపో. కా. 2 : 47). రక్షణ పొందిన వారి పేర్లు మాత్రమే ఈ జీవగ్రంథములో వ్రాయబడును. నీ పేరు ఉండవలె నన్న నీవు రక్షణ పొందవలెను. "జీవగ్రంథములో పేరు లేనిచో అగ్ని గుండములో పడవేయబడుదురు" (ప్రకటన 20:15).

మరియొక గ్రంథము :- దేవుని వాక్యము (బైబిలు). "నన్ను నిరాకరించి నా మాటలు అంగీకరింపని వానికి తీర్పు తీర్చువా డొకడు కలడు. నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పుతీర్చును" (యోహా 12:48). దేవుని మాటలు, యేసు చెప్పిన మాటలు, పరిశుద్ధాత్మవలన చెప్పబడిన మాటలు బైబిలులో వ్రాయ బడినవి. ఆ మాటల ప్రకారముగా చేయని యెడల వాడు అగ్నిగుండ ములో పడవేయబడును. దేవుని చిత్తము దేవుని వాక్యము ద్వారా తెలుపబడెను. మత్త 7:21 చూడుము. వాక్యప్రకారము జీవించనిచో నాయొద్దనుండి పొండని అంత్యతీర్పులో క్రీస్తువారు చెప్పుదురు.

"ఆ గ్రంథములయందు వ్రాయబడియున్న వాటిని బట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పు పొందిరి" (ప్రకటన 20:12).

క్రియల పుస్తకము: ప్రతివానికి దేవుడు ఒక పుస్తకాన్ని పెట్టుచున్నాడు. ఆ పుస్తకములో వాని జీవితములో జరిగించిన క్రియలు, పలికిన మాటలు అన్ని రికార్డు అగుచుండును. కారు నడుచుచున్నప్పుడు ఎన్ని మైళ్ళు వెళ్ళిందో చూపించు యంత్రము కారులో అమర్చబడుచున్నది. ఇంటిలో విద్యుత్తు ఎన్ని యూనిట్లు కాలిందో తెలియజేయు మీటరు అమర్చుదురు. అది ఎన్ని యూనిట్లు నెలలో వాడుకొన్నది చూపించును. అలాగే దేవుడు మన క్రియలన్ని చూపించు పుస్తకము మనకిచ్చాడు. ప్రతి దినము ప్రతివాడు చేయు క్రియలు మాటలు సమస్తము ఒక పొల్లైనా పోకుండా వ్రాయబడును. 139వ దావీదు కీర్తన 1-24 వచనములు చదువుము. "నా దినము లన్నియు నీ గ్రంథములో లిఖితమాయెను. నా సంచారములను నీవు లెక్కించి యున్నావు. నా కన్నీళ్ళు నీ బుడ్డిలో ఉంచబడియున్నవి" (కీర్తనలు 56:8). "మీ తలవెంట్రుకలన్నియు లెక్కింపబడి యున్నవి గనుక మీరు భయపడకుడి. మీరనేక పిచ్చుకలకంటె శ్రేష్ఠులు" (మత్తయి 10:30).

అప్పుడు యెహోవా యందు భయభక్తులు గలవారు ఒకరితో ఒకరు మాటలాడుకొనుచుండగా యెహోవా చెవియొగ్గి ఆలకించెను. మరియు యెహోవా యందు భయభక్తులు కలిగి ఆయన నామమును స్మరించుచు ఉండువారికి జ్ఞాపకార్థముగా ఒక గ్రంథము ఆయన సముఖమందు వ్రాయబడెను" (మలాకీ 3:16). తీర్పు దినమున ప్రతివాని జీవిత క్రియలు దేవుడు చదువును. నీ పుస్తకమును ఆయన మాత్రమే చదువును. ఏదియు మరుగుపడనేరదు. న్యాయ తీర్పునకు రాకముందే నీ గ్రంథాన్ని సరిచేసికొనుము. క్రీస్తు రక్తములో కడుగ

బడి తెల్లని నీతి వస్త్రము ధరించి దేవుని సన్నిధిని కనబడుటకు సిద్ధ పడుము. లేనిచో నరకమునకు పోవుట తప్పదు.

**5. తుది తీర్పు మాటలు :** తీర్పుదినమున సాక్షులు అయ నకు అక్కరలేదు. నీ క్రియలే నీపై సాక్ష్యము పలుకును. "మను ష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేను వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున నా తండ్రి యెదుట నేనెరుగనందును" (మత్తయి 10:32, 33). ప్రభువే సాక్ష్యము పలుకును. "ఆ దినమందు అనేకులు నన్ను చూచి ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా! నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా! నీ నామమున అనేకమైన అద్భుతములను చేయలేదా అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను అక్రమము చేయు వారలారా నాయొద్దనుండి పొండని వారితో చెప్పు దును" (మత్తయి 7:21-23). వీరు దేవుని సేవకులే అని అనుకొనిరి. గాని తీర్పులో వీరి సంగతి తేలినది (మత్త 15:13) చూడుము. అంత్య తీర్పునాడు క్రీస్తుప్రభువు న్యాయాధిపతిగా ఉండి ఆఖరుగా చెప్పే తీర్పు రెండే మాటలు. అవి రండి-పొండి గొర్రెలు-మేకలు, నీతి మంతులు-పాపులు.

"అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచి నా తండ్రి చేత ఆశీర్వదింపబడిన వారలారా రండి లోకము పుట్టినది మొదలు కొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి" (మత్తయి 25:34). "అప్పుడాయన ఎడమవైపున ఉండువారిని చూచి శపింపబడిన వారలారా నన్ను విడచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి. వీరు నిత్యశిక్షకును, నీతి మంతులు నిత్యజీవమునకును పోవుదురు" (మత్తయి 25:46). "మరణ మును మృతుల లోకమును ఈ అగ్నిగుండములో పడవేయబడెను

ఈ అగ్నిగుండము రెండవ మరణము. ఎవని పేరైనను జీవగ్రంథమందు కనబడని యెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను" (ప్రకటన 20:14-15).

6. తీర్పు సమయము : "మరియు ధవళమైన సింహాసనము దానియందు ఆసీనుడై యున్న యొకని చూచితిని. భూమ్యాకాశములు ఆయన సముఖమునుండి పారిపోయెను. వాటికి నిలువ చోటులేక పోయెను" (ప్రకటన 20 : 11). అనగా వాటి పని ముగింపబడెను. "అయితే ప్రభువు దినము దొంగవచ్చునట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహా ధ్వనితో గతించిపోవును. పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమై పోవును. భూమియు దానిమీదనున్న కృత్యములు కాలిపోవును" (II పేతురు 3:10-12).

క్రీస్తువారి రెండవ రాకడ దినమైన వెంటనే తీర్పు దినము గావున మధ్యను చాలా కాలముండే బోధలు తప్పు (II తిమోతి 4:1; II థెస్స 1:6-8; II పేతురు 3:14; అపో. కా. 17:31; 1 కొరి 1:8; ఫిలిప్పీ 1:10; ఈ వచనములు చూడండి. క్రీస్తు రెండవ రాకడ ఎవరికి తెలియదు (మార్కు 13:32-37; 1 థెస్స 15:1-4; II థెస్స 2:1-3 చూడుము). ఆయన త్వరగా వచ్చుచున్నాడు (ప్రకటన 3:11; 22 : 12). "మీ దేవుని సన్నిధిని కనబడుటకై సిద్ధపడుడి" (ఆమోసు 4:12). (సమాప్తం)

—P. ప్రకాశం, హైదరాబాదు.

---

## శ్రమలకు కారణములు

## (Causes of Suffering)

మనమెందుకు శ్రమ ననుభవించుచున్నాము? నా శ్రమ లన్నింటి కొరకు నేను దేవుని నిందింపవచ్చునా? శరీర సంబంధమైన తండ్రి

తాను ప్రేమించు కుమారుని సరిదిద్దుటకు శిక్షించునట్లు దేవుడు కొన్ని సార్లు మనలను సరిదిద్దుటకు శిక్షించును (హెబ్రీ 12:5-11; కీర్త 119:67, 71; రోమా 5:3, 4; యాకోబు 1:2-4). అయితే ఎప్పుడు మనము శ్రమ ననుభవించుదుమ ! ప్రతీ శ్రమకు దేవుడు కారణం కాదు అని మనము తెలిసికొనలేము. నిజానికి మన బాధలకు ఇతర కారణములు కలవని అనేక సార్లు తెలిసికొందుము. ఆ కారణము లేవనగా,

1. ప్రకృతి చట్టమును ఉల్లంఘించుట: నేను ఒక ఎత్తైన స్థలముపై నా పాదము మోపితే నేను పడిపోగలను. నా చేతిని అగ్నిలోనికి చాచితే నా చేయి కాలిపోగలదు. ఎన్నుకొనుటచేతనే గాని లేదా నా అజ్ఞానము వలననే గాని హాని కలుగుట సమానంగానే ఉండును.

2. భౌతిక ప్రపంచములో ప్రమాదములు సంభవించుట వలన. సొలొమోను ఇట్లు వ్రాసెను. "...అదృష్టము చేతనే కాలవశము చేతనే అందరికి కలుగుచున్నది" (ప్రసంగి 9:11). మానవులందరి జీవితాలలో ప్రమాదములు సంభవించును. అయితే ఎక్కువ జాగ్రత్త తీసికొనుటద్వారా కొన్ని సమయములలో మనకు ప్రమాదములు సంభవించకుండా చూచుకొనగలము. కాని అన్ని కాలములలో ఏమి సంభవించునో తెలిసికొనుటకు వీలుపడదు.

3. మనము నిశ్చయించుకొనిన నిర్ణయాలు జీవితమంతా హానికరమైన, కష్టతరమైన నిర్ణయాలతో నిండియున్నది. కొన్నిసార్లు మనము ఎన్నుకొనిన ఎన్నిక గొప్ప హానితోను, భారములతోను ఉండును. ఏలయనగా అట్టి ఎన్నికద్వారా గొప్ప లాభమును మనము పొందుదుము. కొన్నిసార్లు మనము సుఖ ప్రయాణమునకు బదులు వేగముగా ప్రయాణించాలని నిర్ణయించుకొంటాము. ఒక ఎడారిలో అనేకములైన వరదలు సంభవింపక పోవచ్చు. అయినను మనుష్యులు వరదలు ఎక్కువగా సంభవించు ప్రాంతాలలోను, హానికలుగు స్థల

ములలోను నివసించడానికి నిర్ణయించుకొంటారు. ఎందుకనగా అక్కడి నేల సారవంతమైనది. ఏ ఇతరునికో సహాయము చేయుటద్వారా తమ జీవితంలో కష్టములను లేక అపాయములను కొనితెచ్చుకోవచ్చు. మన క్రియలయొక్క మూల్యములను, అపాయములను, లాభములను మన జీవిత పర్యంతము మోయుట తప్పదు (లూకా 14 : 25-33; మత్తయి 13:44-46; మార్కు 10:28-30; 1 తిమోతి 4:8 చూడుము). మన ఎన్నికద్వారా కలిగిన కష్టముల నిమిత్తం ఏ ఒక్కరిమీద నింద మోపజాలము. మనకు ఎన్నుకొనే అవకాశ మున్నప్పుడు మన క్రియల ఎన్నికలలో జాగ్రత్త పడాలి. "... వివేకియైనవాడు తన నడతలను బాగుగా కనిపెట్టును" (సామెతలు 14:5; 22:3).

4. ఇతరుల నిర్ణయాలు మనలను కొన్నిసార్లు బాధించును: నేనొక్కడినే ఈ లోకములో జీవించుటలేదు. ఇతరుల నిర్ణయాలు కొన్నిసార్లు నా జీవితంపై ప్రభావము చూపును. అంతేగాక నా నిర్ణయాలు కూడా ఇతరులపై ప్రభావము చూపును. నా చుట్టునున్న ప్రజలు పరిపూర్ణులు కారు. ఇతరులు నన్ను బాధింపకూడదని తలంచినా కూడా వారి నిర్ణయాలలో కొన్ని నన్ను బాధించును.

5. ఇతరుల పాపము తరచుగా మనలను శ్రమ పెట్టును. ఒక వ్యక్తి తాను లోభము, కామము, మత్సరము, అసూయ, స్వప్రయోజనము, సోమరితనము, జారత్వము, త్రాగుబోతు, ద్వేషము మరియు ఇతర పాపములకు అప్పగింపబడియుండును. కొద్దిమందియొక్క దొంగతనము, లోభము వలన అందరికొరకు ధరలు పెంచబడును. నేరములు పెరుగుటవలన మంచి పౌరులపై పన్నులభారము పడును. ఒక మనుష్యునియొక్క క్షణికమైన పాప సంతోషము ఇతరులు జీవితాంతము దౌర్భాగ్య స్థితిలో నుండునట్లు చేయును. "... ఒక పాపాత్ముడు అనేకమైన మంచి పనులను చెరుపును" (ప్రసంగి 9:18). ఈ వాక్యమునకు ఈ లోకము నిదర్శనముగా ఉన్నది.

6. మన స్వంత పాపములు మన శ్రమలకు కారణము. దేవుడు మనకు మంచిని గాని లేక చెడును గాని చేయు స్వేచ్ఛను ఇచ్చెను. పాపము చేయడానికి నిర్ణయించుకొన్నప్పుడు మన జీవితాలలో కష్టములను తెచ్చుకొందుము. "మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు. మనుష్యుడు ఏమివిత్తునో ఆ పంటనే కోయును". "ఏలయనగా తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను పంటను కోయును. ఆత్మనుబట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్యజీవమను పంట కోయును" (గలతి 6:78). మనము నిత్యము మంచి క్రియలను, మంచి ఆలోచనలను, లేక సారములేని చెడు విత్తనాలను విత్తుతూ ఉంటాము. ఇవి మంచి లేక చెడు ఫలములను ఉత్పత్తి చేయును. "యథార్థమైన నీతి జీవదాయకము, దుష్టక్రియలు విడువక చేయువాడు తన మరణము నకే చేయును" (సామెతలు 11:19). అనేక సార్లు మన క్రియలయొక్క ఫలితమైన హానిగాని లేక ఆశీర్వాదముగాని ఇతరులద్వారా మనకు సంభవించును. మన హృదయము యొక్క ఆలోచనలు మన మంచి ఆరోగ్యానికి గాని లేక అనారోగ్యమునకుగాని దోహదపడును (సామె తలు 17 : 22; మత్తయి 6 : 34; II తిమో 1:7; హెబ్రీ 12 : 12; ఫిలిప్పి 4 : 4-7, 13 ). కొన్ని పర్యాయములు మన పాపముల యొక్క ఫలితము మన జీవితాలపై వెంటనే ప్రభావము చూపును. కొన్ని పర్యాయములు చాలా ఆలస్యముగా ఆ ప్రభావము కనిపించును.

కొన్ని పర్యాయములు పాపము తిరిగి మరమ్మత్తు చేయడానికి వీలులేనంత గొప్ప నష్టమును కలుగజేయును. ఉదాహరణకు మన మొక వ్యక్తిని హత్యచేస్తే అతనికి తిరిగి జీవము నీయలేము. మనము మారుమనస్సునొంది దేవునికి విధేయత చూపితే దేవుడు మనలను పూర్తిగా క్షమించును (అపో. కా. 2:38; 17:30; 1 యోహా 1:7-9) ఆ పైన పరలోకమందు ఆనందించగలము. పరలోకమందు బాధలు, విచారముండదు (ప్రకటన 21:4). అయితే మనము పాపముద్వారా

కలిగే హానిని గుర్తించ వలసిన అవసరత ఉంది. పాపముద్వారా పర లోకమును పోగొట్టుకొందుము.

మన హృదయములో దేవుని వాక్యమును నాటినప్పుడు మన లను బాధించే పాపక్రియలు మనం చేయకుండా ఆ వాక్యము కాపా డును (కీర్త 119:11; హోషేయ 4:6; యోహాను 8:31-32). దేవుని వాక్యమును చదువుట, దానికి విధేయత చూపుటద్వారా మన మార్గ మును తక్కువ కష్టములతోను, ఎక్కువ సంతోషముతోను ఉంచు కొనగలము. "...మీ పాదములకు మార్గములను సరళం చేసికొనుడి" (హెబ్రీ 12:13). దేవుని వాక్యమును పఠించుట, అనుసరించుటద్వారా మన జీవితంలో ఇప్పుడు, ఆ తరువాత కూడా ఆశీర్వాదములు పొంద గలము (రోమా 12:2; 1 తిమోతి 4:8).

7. సాతాను మనకు బాధలు కలిగించును : సాతానుడు లేక 'అపవాది' ఆదినుండి పాపము చేయువాడును, నరహంతకుడునై యున్నాడు (యోహా 8:44; 1 యోహా 3:8). అతడు మోసగాడును, అబద్ధమునకు జనకుడునై యున్నాడు (యోహా 8:44, ప్రకటన 12:9; II థెస్స 2 : 9). సమస్త నీతికి, మంచితనానికి విరోధి సాతాను అపొ. కా. 13:10; మత్తయి 13:39). దుర్మార్గాన్ని, చీకటిని పాలించు వాడు (ఎఫెసీ 6:12; అపొ. కా. 26:18). ఆదామును పాపములోనికి నడిపించుటద్వారా సాతానుడు ఈ లోకములోనికి పాపమును, మరణ మును తీసికొని వచ్చెను (ఆది కాం. 3:1-7; ప్రకటన 12:9; రోమా 5:12). మనలను నిందించుటకు, హింసించుటకు, చెరపట్టుటకు, మింగు టకు సాతానుడు వెదకుచున్నాడు (యోబు 1 : 2; ప్రకటన 12:10; 1 తిమోతి 3:7; II తిమోతి 2:26; 1 పేతురు 5:8). సాతాను చేయు ప్రతి పనియొక్క ఉద్దేశ్యము మనలను బాధించుట, నాశనము చేయుటయై ఉన్నది.

దేవుడు, సాతానువలెగాక ఎవడును మరణము నొందుటను చూచి ఆనందించువాడు కాదు (యెహెజ్కేలు 18:32). నిజానికి దేవుడు దుర్మార్గులు మరణము నొందుట చూచి ఆనందించువాడు కాడు (యెహెజ్కేలు 33 : 11). అందరు రక్షింపబడవలెనని ఆయన కోరుచున్నాడు (II పేతురు 3:9).

మన జీవితాలలోని సమస్య లన్నింటికి కారణములను తెలిసికొనుటకు దేవునివలె మనము వివేకులై యుండు అవసరత ఎంతైనా కలదు (యోబు 33:42). అయితే మనము దేవునివంటివారము కాము. దేవుడు మనలను ప్రేమించుచున్నాడు అనునది, ఆయన చేయు ప్రతి పని మన మంచికొరకే అని తెలిసికొనుట మనకు చాలును (ఆది కాం 1:2; 50 : 20; ద్వితీ కాం 6:24; 10 : 13; యిర్మియా 38 : 38, 39; యోహాను 3:16; అపొ. కా. 10:38; 14:17; రోమా 8:28; హెబ్రీ 12:10-11; యాకోబు 1:17; 1 యోహా 4:8).

—రోయ్‌సి ఫ్రెడరిక్.

---

## ఆ మూడు సిలువలపై జరిగిన దేమి ?

### (What Happened On The Those Three Crosses ?)

క్రీస్తు సిలువ వేయబడినప్పుడు ఇద్దరు దొంగలు కూడ చని పోయిరి. (లూకా 23 : 32). మొదట ఆ ఇద్దరు దొంగలు యేసునకు వ్యతిరేకముగ మాటలాడిరి (మత్త 27:44). అందు ఒకడు మారు మనస్సు పొంది మిగిలిన వానిని గద్దించెను (లూకా 23:40). అతడు మిగిలిన వానితో సిలువ వేయబడుట మనకు తగియున్నదని చెప్పెను. "మనకైతే యిది న్యాయమే. మనము చేసినవాటికి తగిన ఫలము పొందుచున్నాము గాని ఈయన ఏ తప్పిదమును చేయలేదని చెప్పెను"

(లూకా 24 : 41). అతడు నజరేయుడైన యేసును గూర్చి బాగుగా ఎరిగినవాడై ఆయనను గూర్చి సత్యాన్ని చెప్పాడు. ఒక నేరస్థుడు తన నోటితో సిలువపైనుండి మధురమైన మాటల్ని పలికి చనిపోయాడు ఆ మాట లేసనగా యేసు నిరపరాధి! యేసు పాపరహితుడు!

"ఆయనను చూచి యేసూ, నీవు నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను. అందుకాయన వానితో - నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను" (లూకా 23 : 42), 43 క్రీస్తు అపొస్తలులతో చెప్పెను. "మీరు పరలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును. నమ్మనివానికి శిక్ష విధింపబడును" (మార్కు 16 : 15-16). నమ్మి బాప్తిస్మము పొందని వాడు రక్షింపబడును. ఎందుకనగా సిలువపైనున్న దొంగ బాప్తిస్మము పొందలేదు." అని ఆయన చెప్పలేదు. నీటి బాప్తిస్మమును గూర్చి బైబిలు బోధించే విషయాలతో సిలువపైనున్న దొంగయొక్క వృత్తాంతాన్ని కలిపి బాప్తిస్మము అవసరం లేదని చెప్పేవారికి క్షమాపణ లేదు. ఈ దొంగ క్రైస్తవ యుగంలో జీవించలేదను సంగతి వారు తెలిసికొనవలెను. "నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువు" అని యేసు దొంగతో చెప్పెను. అప్పుడు మోషే యుగము పూర్తి కాలేదు. ఆసమయంలో క్షమించి, రక్షించే తన అధికారముతో అర్హుడైన అతని విషయంలో తన శక్తిని వినియోగించెను. ఆయన మరణించిన తరువాత క్రొత్తనిబంధన అమలులోనికి వచ్చెను (హెబ్రీ 9:16-17).

సిలువ వేయబడిన ఇద్దరు దొంగలలో ఒకడు మారుమనస్సు పొంది పాపములనిమిత్తమై క్రీస్తు చనిపోక ముందుగానే చనిపోయెను. తద్వారా ప్రభువు అతనిని రక్షించెను. క్రొత్త నిబంధన అమలులోనికి రాకముందు పాపియైన దేవుని బిడ్డను ప్రభువు రక్షించిన విధమది.

కల్వరిలో మరో దొంగ మారుమనస్సు పొందినట్లు బైబిలు చెప్పుటలేదు. అతడు మారుమనస్సు పొందలేదు కనుక అతడు పాపములో చనిపోయెను. నీవు పాపివైనయెడల నీవు పాపములో చనిపోవువరకు పాపములో జీవించవద్దు. పాపములో చనిపోయినవారు ఆయన వెళ్ళిన చోటికి వెళ్ళలేరని బోధించెను (యోహా 8:21-24).

మన ప్రభువైన క్రీస్తు మన పాపముల నిమిత్తమై చనిపోయెను. మన పాపముల నిమిత్తము దేవుడు అంగీకరించగల బలి మరొకటి లేదు. మన పాపము లెంత ఘోరమైనవో ఈ విషయము వెల్లడి చేయుచున్నది. యేసుయొక్క మరణము బలియాగము విషయాలలో చెప్పబడని సంగతులను ఏ మానవుడు పాటించకూడదు. బైబిలు బోధించే విషయాలను మాత్రమే నమ్మవలసియున్నది. అలా విశ్వసించకుండ మిగిలిన విషయాలను నమ్మితే యేసును గూర్చి నమ్మ శక్యము కాని ఇతర విషయాలను నమ్మవలసి యుంటుంది.

నీవు క్రైస్తవుడవు కానిచో సిలువపైనున్న దొంగ రక్షింప బడిన విధంగా రక్షింపబడాలని కోరుకొని మోసపోవద్దు. దయచేసి యేసును విశ్వసించి, మారుమనస్సు పొంది ఆయన నామమున పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము. అప్పుడు నీవు పరిశు ద్ధాత్మ అను వరమును పొందుదువు (అపొ. కా. 2:38).

— బేసిల్ ఓవర్టన్.

---

## ప్రేమ కలిగి నడుచుకొనుట

మనము దేవుని ప్రేమ మూలంగా ఈ లోకంలో జీవించ గలుగుచున్నాము. ప్రేమ అనే దానికి అర్థం చెప్పలేము. ప్రేమ గురించి చాలామంది తెలుసుకొనలేక పోవుచున్నారు. ముఖ్యముగా ఉదాహరణకు అన్నదమ్ములు నిష్కపటమైన ప్రేమ కలిగి ఉండాలి.

సహోదర ప్రేమ ఇరుగు పొరుగువారి మధ్య ప్రేమ, భార్యాభర్తల మధ్య ప్రేమ, బంధు మిత్రులమధ్య ప్రేమ, సంఘములో ప్రేమ, తల్లిదండ్రుల ప్రేమ, మరియు దేవుని ప్రేమ ఇవన్నియూ ప్రేమ యొక్క విలువను తెలియజేయుచున్నాయి. పొరుగువాని మధ్య ప్రేమ అనగా (గలతీ 5 : 14) లో వ్రాసినట్లయితే "ధర్మ శాస్త్రమంతయు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము". అనగా మనము ఎలా జీవిస్తున్నాము బాధలను, శ్రమలను, ఇబ్బందులను, సుఖదుఃఖాలకు చింతిస్తాము. పొరుగువాని శ్రమలలోను, అనందములోను పాలివారమై ఉండాలి.

## ప్రేమ లక్షణాలు

ప్రేమ శాశ్వతకాల ముండును. నీవు చనిపోయినగాని నీ ప్రేమ గురించి ఇతరులు నిన్ను గూర్చి చెప్పుకొందురు. ప్రేమ అనేది ఢంభ ముగా ఉండదు. ప్రేమ అమర్యాదగాను, మరియు ఉప్పొంగడం గాని, కోపపడుటగాని ప్రేమ లక్షణములు కాదు. ప్రేమ మత్సర పడదు. నిజముగా ప్రేమలేనివాని జీవితం వ్యర్థం (1 కొరింధీ 14 : 1) లో "ప్రేమ కలిగి ఉండుటకు ప్రయాసపడుడి" అని వ్రాయబడి యున్నది. దేవుని ప్రేమను కలిగి ఉండాలంటే శ్రమలోను, కష్టములోను, శాంతం (ఓర్పు) ను కలిగి ఉండాలి. ఇందు విషయమై ప్రార్థనాశక్తితో ఓర్పును దయచేయమని దేవుని ప్రార్థించాలి.

## ప్రేమ కలిగి ఎలా ఉండాలి

నిజంగా ఒక మనిషి ప్రేమ కలిగి ఉన్నాడని చెప్పాలంటే అతని మనస్సును మార్పు తెచ్చుకోవాలి. మార్పు వలన మనస్సులో "ప్రేమ భావము" ఏర్పడుతుంది. ప్రేమకలిగి ఉండాలంటే మనిషి నూతనజన్మ (New Birth) కలిగిఉండాలి.

(1 యోహాను 1 : 10): "తన సహోదరుని ప్రేమించువాడు

వెలుగులో ఉన్న వాడు" అలాగే 11వ వచనములో చూచినట్లయితే "తన సహోదరుని ద్వేషించువాడు చీకటిలో నడుచుచున్నాడు, చీకటి అతని కన్నులకు గుడ్డితనమును కలుగజేసినది. గనుక తాను ఎక్కడికి పోవుచున్నాడో అతనికే తెలియదు. పై రెండు వచనము లలో చూసినట్లయితే సహోదర ప్రేమలోని తేడాను గమనించ వచ్చును. దీనిలో సహోదరుని ద్వేషించువాని కన్నులకు చీకటి అంధత్వం కలుగజేసింది. దేవుడు మీతో చెప్పునదేమనగా "మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై ఉండునట్లు మీ శత్రు వులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారి కొరకు ప్రార్థన చేయుడి" (మత్తయి 5:44). దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాబట్టి మనము దేవుడు చెప్పినట్లు శత్రువులను ప్రేమించవలెను.

## నమ్మికయందు నిలకడ

యేసుక్రీస్తు ఇలా చెప్పెను—"మీరు నా వాక్యమునందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహిం చెదరు" అనెను (యోహాను 8:31). అయినను మన జీవితము పరిపూ ర్ణము కాలేదు గనుక యోహాను పత్రికలో ఇట్లు వ్రాయుచున్నాడు. మనం పాపము లేనివారమని చెప్పుకొనిన యెడల మనలను మనమే మోసపుచ్చుకొందుము. మరియు మనలో సత్యముండదు (1 యోహాను 1 : 8) లో వ్రాయబడి యున్నది. అనగా మనం ఏ పాపం చేయలేదని చెప్పినయెడల దేవుని మోసగించినవార మగుదుము.

ప్రియమైన సహోదరులారా! మీరు సమస్తమైన విషయము లోను "ప్రేమ కలిగి నడుచుకొనుడి" (ఎఫెసీ 5:2). ధనము శాశ్వతము కాదు (సామెతలు 27 : 24). మరియు ప్రేమ శాశ్వతకాల ముండును (1 కొరిం 13:8) అని వ్రాయబడినట్లు ఈ రెండు వచనములలో ధనముకు కాక ప్రేమకు ఎక్కువ విలువ చూపించును. సంఘం ప్రభు వును ప్రేమించాలి. సంఘంలో ఎవడైననూ ప్రభువును ప్రేమింప

కుంటే వాడు శపింప బడుననియు నుడివెను (1 కొరిం 16 : 22). మన యెడల దేవునికున్న ప్రేమను మనమెరిగినవారమై దానిని నమ్ముకొని యున్నాము. దేవుడు ప్రేమస్వరూపియై యున్నాడు. ప్రేమయందు నిలిచియుండువాడు దేవుని యందు నిలిచి యున్నాడు. దేవుడు వానియందు నిలిచియున్నాడు. మనము దేవుని వాక్యమును విశ్వసించిన యెడల సంపూర్ణమైన ప్రేమను కలిగియుందుము.

—ఆనంద కుమార్ చేరుగొండి, గోరంటాడ.

---

## కాకినాడ బిల్డింగు విరాళముల జాబితా

ఈ దిగువ నుదహరించిన సోదరీ సోదరులు కాకినాడ భవన నిర్మాణము నిమిత్తము విరాళము నిచ్చిరి. డిశంబరులో జరుగు కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్ సెమినార్‌ను ఈ నూతన భవనంలో ఏర్పాటు చేయ ప్రయత్నించుచున్నాము. మీ ప్రార్థన సహకారముల నందించండి. విరాళము నిచ్చిన వారందరికీ మా హృదయపూర్వక వందనములు.

| | |
|---|---|
| T. లక్ష్మణరావు, S.B I., బొబ్బిలి | 100-00 |
| K. జోసెఫ్, K. జగన్నాధపురము, అమలాపురం | 40-00 |
| Y. ఏలియా, c/o. 99 APO | 100-00 |
| N. జాన్, మద్రాసు | 50-00 |
| G. భాస్కరరావు, గోడిపాటిపల్లి, ప్రకాశం జిల్లా | 50-00 |
| S. ఇస్సాకు, చింతలపూడి, ప॥గో॥జి | 100-00 |
| P.P. రాజు, గుండుకొలను, ,, | 20-00 |
| M. జాన్, విజయనగరం | 50-00 |
| K. రాజబాబు, తిరువూరి | 20-00 |
| N. వందనందాస్, మంగళగిరి | 500-00 |
| D. పుల్లయ్య, కూనవరం | 50-00 |

# కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్

నిర్వహించుచున్న

# బైబిల్ సెమినార్

**1990 డిశంబరు 10 నుండి 16 వరకు**

ప్రసంగీకులు : **Bro.** పెర్రి బి. కోతమ్, **U.S.A.**

**Bro. J.C.** బెయిలీ, **Canada**

**Bro.** బిల్ పేక్ స్టన్, **U.S.A** మరియు

**Bro. J.B.** ట్రోటర్, రేటవున్, **U.S.A.**

స్థలం : **క్రీస్తు సంఘం–సత్యవాణి కార్యాలయం**

సాంబమూర్తి వీధి

కుళాయిచెర్వు ఎదురుగా - పశువుల ఆసుపత్రి దగ్గర

రామారావుపేట, కాకినాడ - 533 004.

దూరమునుండి వచ్చు వారికి స్వల్ప ఖర్చుతో భోజన వసతి సదుపాయములు కలవు. కుటుంబ, సంఘ సమేతంగా వచ్చి దైవవాక్య జ్ఞానం, ఆత్మీయ ఆశీర్వాదం పొందండి.

వివరములకు ఈ దిగువ సంప్రదించండి :

**Director**

**Kakinada School of Preaching**

**Seshagiri Rao St., Kakinada - 4**

**Ph : 74882.**

# Kakinada School of Preaching

invites you to a

## BIBLE SEMINAR

**1990, DECEMBER 10 to 16**

*Speakers* : **Perry B. Cotham, U.S.A.**
**J.C. Bailey, Canada**
**Bill Paxton, U.S.A. and**
**J.B. Trotter, Raytown, U.S.A.**

Every day at : 10-00 a.m.
3-00 p.m. and
6-30 p.m.

Place ; Church of Christ
Satyavani Complex
Snmbamurthy Street,
Near : Veterinary Hospital
opp : Municipal Water Works
KAKINADA - 4

Come & Bring Your Family & Friends !!

| | |
|---|---|
| V. చలమయ్య, రుద్రవరం | 25.00 |
| K. కామేశ్వరరావు, మండపేట | 100.00 |
| B. టైటస్, రాజాం | 25.00 |
| శ్రీమతి I. లలితమ్మ, కోరుమిల్లి | 25.00 |
| శ్రీమతి I. కాంతమ్మ, కోరుమిల్లి | 25.00 |
| T. ప్రసాదరావు, రెడ్డిగూడెం | 40.00 |
| T. శ్రీనివాసరావు, పాలెం, మహాబూబునగర్ జిల్లా | 15.00 |
| G. క్రిస్పానస్, బెల్గాం | 100.00 |
| M. ఆల్‌ఫ్రెడ్, కల్లూర్ | 50.00 |
| N. పురుషోత్తమ్, మంగనరం, | 100.00 |
| G. విజయరత్నం, శ్రీకాళహస్తి | 100.00 |
| K. సుధాకరబాబు, ఎమ్మిగనూరు, కర్నూలు | 100.00 |
| G. డేవిడ్‌రాజు, నిడదవోలు | 25.00 |
| Dr. Y.L. చంద్రమతి, నెల్లూరు | 100.00 |
| E. మేరీ రత్నకుమారి, కొవ్వూరు | 25.00 |
| మేరీ లక్ష్మి, విజయవాడ | 5.00 |
| P. ఏసయ్య, విజయవాడ | 5.00 |
| A, జ్ఞాన ప్రకాశరావు, క్రిష్ణసముద్రం, చిత్తూరు | 100.00 |
| M· నిరంజనరావు, తణుకు | 340.00 |
| V. చిన్నయ్య, కడలి | 200.00 |
| Y. లాజరు, ముదినేపల్లి | 50.00 |
| G.J. ఆనందరావు, రాజమండ్రి | 116.00 |
| N. డేనియల్ సుకుమార్ బాబు, మద్రాసు | 25.00 |
| M. కొండయ్య, రామానగర్, మద్రాసు | 15.00 |
| J. సరోజిని, టీచర్, గుంటూరుజిల్లా | 50.00 |
| P. N. భూషణం, మైలవరం, కృష్ణాజిల్లా | 50.00 |
| Y. మాలకొండయ్య, ప్రకాశం జిల్లా | 20.00 |
| G. యోహాను, నెల్లూరు | 20.00 |
| G. ఆశీర్వాదం, నల్గొండ | 50.00 |
| G. వరప్రసాద్ కుమార్, భీమవరం | 25.00 |

| | |
|---|---|
| Mrs. & Mr. T.V.N. కుమార్, కాకినాడ - 2 | 400-00 |
| K.V. రత్నం, నందిగామ | 100-00 |
| V. గుర్రయ్య, బిలాస్పూర్ (మధ్యప్రదేశ్) | 50-00 |
| N. రామారావు & చార్లెస్, క్రీస్తుసంఘం, కుంటముక్కల | 220-00 |
| K. జార్జి, వేమునరప్పాడు, అమలాపురం | 100-00 |
| K.S. సుందర్ రాజ్, Rtd. టీచర్, గన్నవరం | 30-00 |
| క్రీస్తుసంఘము, పాకల S. కొండ ప్రకాశం జిల్లా K. ఎలీషాగారిద్వారా | 50-00 |
| క్రీస్తుసంఘం ఉల్లపాలెం, S. కొండ, ప్రకాశం జిల్లా వెంకటేశ్వర్లుగారి ద్వారా | 25-00 |
| N. బసవయ్య, దేవరాపల్లి | 20-00 |
| D. చట్టయ్య, భట్లమగటూర్ | 50-00 |
| D. రమణ, జైతవరం, విశాఖ | 15-00 |
| A. జ్ఞాన ప్రకాశం, కృష్ణసముద్రం | 50-00 |
| O. ఆడమ్, చంద్రాల | 50-00 |

---

Regd. No. R/KD—45/KD H.O.

From
SATYA WAKKU
P.O. Box 80
KAKINADA 533 001

No.

To
..............................................
..............................................
..............................................
..............................................